చేవెళ్లలో హిందూ సమ్మేళనం

చేవెళ్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ అవరణలో హిందూ సమ్మేళనం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వేదాంత గీత ఫౌండేషన్ (నంద్యాల) సభ్యులు అభినవ శంకరానంద స్వామి ముఖ్య అతిథిగా హాజరై ఆధ్యాత్మిక ప్రసంగంతో పాల్గొన్న వారిని ఆకట్టుకున్నారు. ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్క చంద్రశేఖర్ సమాజ నిర్మాణంలో హిందూ సమాజం పాత్రపై వివరించారు. మహిళా వక్తగా సరస్వతీ శిశు మందిర్ సంభాగ్ సమితి సభ్యురాలు శారదా దయానిధి మహిళల పాత్ర, కుటుంబ విలువల ప్రాధాన్యతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో పాశ్చాత్య ప్రభావాల మధ్య మన సంప్రదాయాలను కాపాడుకోవడం అత్యంత అవసరమని అన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ సంస్కృతి ప్రత్యేకతను నిలబెట్టాలని సూచించారు. యువతలో సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించడంతో పాటు దేశభక్తి భావం, నైతిక విలువలు బలోపేతం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉంటేనే సమాజం బలపడుతుందని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమ్మేళనంలో భక్తిగీతాలు, ధార్మిక నినాదాలు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని నింపాయి. స్థానిక భక్తులు, యువకులు, మహిళలు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లల దత్తతపై అవగాహన కల్పించాలి

..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

..కలెక్టరేట్‌లో అడాప్షన్ (దత్తత) హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను ప్రారంభించిన వైనం

..పిల్లల దత్తతకు సంబంధించి చట్టబద్ధతకు వివరాలకై హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పిల్లల దత్తతపై మార్గదర్శకాలతో ప్రజలకు అవగాహన కల్పించటానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అడాప్షన్ (దత్తత) హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అడాప్షన్ హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను ఆయన విచ్చేసి ప్రారంభించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగ ఈ సెంటర్‌ను కలెక్టరేట్‌లో ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు ప్రజావాణి రోజున వచ్చే ప్రజల కోసం ఈ హెల్ప్‌డెస్క్ దోహదపడుతుందన్నారు. దత్తత ప్రక్రియకు సంబంధించి పూర్తి సమాచారం అవసరమైన పత్రాలను ప్రభుత్వ మార్గదర్శకాల వంటి అంశాలను కలెక్టర్ వివరించారు. దత్తతలోని రకాలు అంతర్జాతీయ దత్తత, విదేశీ దత్తత, బంధువుల నుంచి తీసుకున్నటువంటి దత్తత గురించి, పిల్లలను దత్తత తీసుకోవాలని దంపతులకు సరైన విధానం నియమాల నమోదు ప్రక్రియ గురించి తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ ఆసుపత్రిలో గాని, నర్సింగ్‌హోమ్స్‌లో గాని పిల్లలను దత్తత ప్రక్రియ తీసుకోవటానికి ప్రవేశాలు కావన్నారు. పిల్లల దత్తత ప్రక్రియను ఇంటి నుంచి గాని ఆన్‌లైన్ సెంటర్స్ నుంచి పోర్టల్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం మాట్లాడుతూ ఆశా వర్కర్లకు శిక్షణలో భాగంగ స్పాన్సర్‌షిప్, పిల్లల దత్తత గురించి జిల్లాలోని ఆశావర్కర్లకు శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. అక్రమంగా దత్తత తీసుకున్న దంపతులు ఎవరైనా ఉంటే చైల్డ్‌హెల్స్ లైన్ 1098కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. పోస్టర్ కేర్ ప్రతి ఏరియాలో ఇంటింటికి వెళ్లి మహిళలు కుటుంబాలతో మాట్లాడి దత్తతపై ఉన్న అపోహలను తొలగిస్తూ చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథ పిల్లల సంరక్షణ దత్త ప్రక్రియపై అవగాహన పెంచేందుకు ఆరోగ్య విభాగం కీలక చర్యలు చేపట్టాలని కలెక్టరేట్ ప్రాంగణంలోకి తీసుకవచ్చామన్నారు.మిషన్ వాత్సల్య పోర్టల్ ద్వారా పిల్లల అడాప్షన్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అక్రమ దత్తతను తీసుకున్న వారిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. పిల్లలకు సురక్షితమైన భవిష్‌త్‌ను చట్టబద్ధమైన దత్తత మార్గం అణువైనదని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథ పిల్లలకు సురక్షితమైన భవిష్‌త్‌ను కల్పించటమే కాకుండ పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆశావర్కర్లు జిల్లా పరిరక్షణ సిబ్బంది, సంక్షేమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

..ఫోటోవార్త.30డి3ె1.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అడాప్షన్ (దత్తత) హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పాల్గొన్న అధికారుల రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పెట్రోల్, డిజిల్‌కు కొరత లేదు

..ప్రజల్లో ఆందోళన వద్దు ..బంకులలో నిల్వలు ఉన్నాయి.. అపోహలను నమ్మవద్దు

..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి..తూంకుంటలో పెట్రోల్ బంకును సందర్శించి తనిఖ చేసిన వైనం

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 30: ప్రభాతవార్త జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డిజిల్ కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బంకులలో నిల్వలు ఉన్నట్లు, అపోహలను నమ్మవద్దని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి స్పష్టం చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంటలోని పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డిజిల్ సరిపడ నిల్వలు ఉన్నట్లు, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. అయిల్ డిపోల నుంచి సరఫరా కూడ సరిపోయేంత ఉన్నట్లు వినియోగదారులు సోషల్ మీడియాలో చూసి ఆందోళనకు గురికావద్దన్నారు. పెట్రోల్ బంకుల్లో బారుల తీరవద్దని, ఎప్పటికపుడు బంకులలో ఇంధనం వచ్చే విధంగ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వినియోగదారులు అవసరాల మేరకు ఇందనం కొనుగోలు చేయాలని, ఇంధనం సరఫరాపై భయాందోళనలు వద్దని అన్నారు.అయిల్ కంపెనీ ప్రతినిధులను, బంకు యజమానులు ఇండెంట్ పెట్టిన వెంటనే వారి ఇంధన సరఫరా అయ్యే విధంగ చూడాలని, జిల్లాలో ఒక్క బంకు కూడ డ్రై అవ్వకుండ చూడాలని జిల్లా సివిల్ సప్లయి అధికారి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. బంకు యజమానులు చాలా అడ్వాన్స్‌గా ఆయిల్ కంపెనీలకు లోడ్ కొరకు ఇండెంట్ పెట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లయి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది, ఆర్ఐ

మేడ్చల్ జిల్లా తూంకుంటలోని పెట్రోల్‌బంకును సందర్శించి తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి దృశ్యం

అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తిచేయాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, ప్రభాత వార్త: జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సి.సి రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎస్.ఎస్.జి భవనాలు, పాఠశాలల కాంపౌండ్ వాల్ పనుల పురోగతిపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , భవిత సెంటర్లు, గోదాముల నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ముఖ్యంగా ఇప్పటికే మంజూరైన పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎక్కడైనా పనులు ప్రారంభం కాకుండా పెండింగ్‌లో ఉంటే వెంటనే గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి మండలానికి కేటాయించిన లక్ష్యాల మేరకు అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, వి.ఏ.ఓ భవన నిర్మాణాలపై దృష్టి సారించి, పూర్తి చేసిన నివేదికలను కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ఖిప్రజా పాలన ప్రగతిఖి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో పనులు కుంటుపడకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండలాల వారీగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నిరక్ష్యం వహించే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి.ఆర్.డి.ఓ శ్రీనివాస్, డి.ఈ.ఓ రేణుకాదేవి, పంచాయతీ రాజ్ ఈ.ఈ ఉమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

ఉత్తమ యాజమాన్య పురస్కారం అందుకోనున్న సరళారెడ్డి

-- నేడు కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం

తాండూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: : ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు రాజకీయ రంగాలలో, వ్యాపార రంగాలలో తమ ఉనికిని చాటుతున్నారు. వ్యాపార, పారిశ్రామిక రంగంలో రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు తీసుకువచ్చిన ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళారెడ్డి నేడు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ యాజమాన్య పురస్కారం అందుకోనున్నారు. తాండూరు ప్రాంతానికి చెందిన బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, బుయ్యని సరళారెడ్డి దంపతులు యాలాల మండలం జక్కెపల్లి సమీపంలో కొన్ని సంవత్సరాల క్రితం రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ కంపెనీని (ఆర్బీఓఎల్) ప్రారంబించారు. భర్తకు తోడుగా సంస్థకు ఎండీగా కొసాగుతున్న సరళారెడ్డి ఎంతో మందికి ఉపాధి కల్పించడంతో పాటు కంపెనీకి మంచి గుర్తింపు తీసుకువచ్చారు. సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న ఆమెకు ఉత్తమ పురస్కారం దక్కింది. మేడేను పురస్కరించుకొని నేడు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ చేతుల మీదుగా ఉత్తమ యాజమాన్య పురస్కారం అందుకోనున్నారు.

స్వంత నిధులతో సిసి రోడ్డు మరమ్మత్తు పనులకు మేడ్చల్ ఎమ్మెల్యే శ్రీకారం

శామీర్‌పేట గ్రామంలో మెయిన్‌రోడ్డుకు కందకంగ తీసిన రోడ్డును మళ్లీ యధావిధిగా రోడ్డు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే మల్లారెడ్డి స్వంత నిధులతో సిసి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టగా పాల్గొని ముహూర్తం చేసిన మాజీ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, చైర్మన్ వంగ భూమిరెడ్డి, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, తదితరుల దృశ్యం

శామీర్‌పేటలో కందకంలా తీసి ఎలాంటి పనులు చేపట్టకుండ వదిలివేయటంతో సిసి రోడ్డు ఇబ్బందికరంగ ఉన్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

శామీర్‌పేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: శామీర్‌పేట గ్రామంలో కొన్ని నెలల నుంచి ఇబ్బందికరంగ ఉన్న రోడ్డు సమస్య ఉండి స్థానిక నాయకుల కోరిక మేరకు మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి స్పందించి స్వంత నిధులతో సిసి రోడ్డుకు మధ్యలో మరమ్మత్తు పనులను చేపట్టారు. గురువారం శామీర్‌పేటలో మాజీ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పెద్ద చెరువుకట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వంగభూమిరెడ్డిలు రోడ్డు మరమ్మత్తు పనులకు ముహూర్తం చేశారు. అయితే గత కొన్ని నెలల కిందట ఓ కాంట్రాక్టర్ వచ్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావటంతో ఉన్న సిసి రోడ్డును కందకంలా తవ్వారు. ఆ తరువాత ఆ నిర్మాణ పనులు చేపట్టకుండా సిసి రోడ్డుకు మధ్యలో కందకంలా తవ్వకాలు జరపటం పక్కనే పైపులు తెచ్చి పెట్టి నెలల తరబడిగా ఎలాంటి పనులు చేపట్టకుండా వదిలేయటంతో ఈ రోడ్డున ప్రజల, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన సంగతి తెలిసిందే. 'వార్తలో కొన్ని నెలల కిందటనే సిసి రోడ్డును మధ్యలో తవ్వారు..పనులు మరిచారు' అనే శీర్షిక వచ్చిన సంగతి తెలిసిందే. అయితే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు చెప్పి మంచిగ ఉన్న సిసి రోడ్డును కందకంలా తవ్వి వదిలివేయటంతో ఈ రోడ్డు సమస్యాత్మకంగా మారింది. తూంకుంట మున్సిపల్ సర్కిల్ ఉండగ నిధులు మంజూరు కావటం ఆ తరువాత మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కీసర సర్కిల్, శామీర్‌పేట డివిజన్ కావటంతో ఆ కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు అంటూ ఎవరు కూడ పట్టించుకోలేదని పలువురు వాపోయారు. అయితే సిసి రోడ్డు మధ్యలో కందకంలా తవ్వటంతో పాటు రోడ్డుకు పక్కనే పైపులు తెచ్చి పెట్టటంతో ఇబ్బందికరంగా మారింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ప్రతి ఆదివారం శామీర్‌పేట పాత గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద ఈ రోడ్డున సంత మార్కెట్ ఉంటుందని ఆ రోజున ప్రజలు, మహిళలు వాహనాలతో, షాపులతో ఇబ్బందులు ఎదుర్కొనటం జరుగుతూ వస్తుంది. ఈ సిసి రోడ్డుకు మధ్యలో కందకంలా తవ్వటం ఎలాంటి పనులు చేపట్టకుండ వదిలేయటంతో రోడ్డు ప్రజలకు ఇబ్బందికరంగ ఏర్పడింది.

ఇక ఎట్టకేలకు శామీర్‌పేట గ్రామస్థులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, బిఆర్ఎస్ మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, సొసైటీ మాజీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వంగ భూమిరెడ్డి, ఆలయ కమిటీ వారు, పలువురు నాయకులు వెళ్లి శామీర్‌పేటలో ఉన్న సిసి రోడ్డు కందకం సమస్యను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసంకు వెళ్లి ఈ రోడ్డు సమస్యను ఆయన దృష్టికి తీసుకవెళ్లటం జరిగిందన్నారు. అయితే దీనికి ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించి తాను ఈ రోడ్డు సమస్యను తీరుస్తానని, రోడ్డుకు ఉన్న కందకంలో సిసి రోడ్డు మరమ్మతు పనులు చేపడుతానని హామీ ఇచ్చిన విధంగా గురువారం ఎట్టకేలకు సిసి రోడ్డు మరమ్మత్తు పనుల కోసం రెడిమిక్స్ యంత్రాలను పంపి సిసి రోడ్డు మరమ్మతు పనులను చేపట్టటం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సొసైటీ మాజీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, గ్రామ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, డి.బాల్‌రాజ్‌గౌడ్, వి.శేఖర్, పవన్‌ముదిరాజ్, వంగ సంజీవరెడ్డి, రాజు, ప్రభాకర్, వై.పండరినాథ్, బి.వెంకటేశ, పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంసి ఉప్పల్ జోన్ కమిషనర్ రాధికాగుప్తాకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

వేసవిలో నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టండ

మంచినీటి నిర్వహణ సిబ్బంది బదిలీలను వాయిదా వేయండి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో మంచినీటి సరఫరా సిబ్బంది బదిలీలను వాయిదా వేయాలని డిప్యూటి కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు ఎంఎంసి ఉప్పల్ జోన్ కమిషనర్ రాధికాగుప్తాను కోరారు. ఈమేరకు గురువారం ఉప్పల్‌లోని జోనల్ కార్యాలయంలో జడ్‌సీ రాధికాగుప్తాను కలిసి నీటి నిర్వహణను సక్రమంగా చేయాలని వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్‌లలో నీటి సరఫరా సరిగా కావడం లేదని తెలిపారు. మిషన్ భగీరథ, బోర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని, రెండు మూడు ఇంచుల నీటి పైపులైనుతో నీటి పంపిణీ జరుగుతుందని ఎక్కువగా నీటి వాల్వులు ఉన్నాయని తెలిపారు. నీటి సరఫరా సిబ్బందిని బదిలీ చేయడం వల్ల ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఇబ్బందులు వచ్చే ఆస్కారం ముందని, వాటర్ మ్యాన్‌ల బదిలీల ప్రక్రియను వాయిదా వేయాలని వారు జడ్‌సీకి విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లో పూర్తి స్థాయి క్షేత్ర స్థాయి సిబ్బంది నివేదికను ప్రణాళిక బద్ధం చేసి నీటి సరఫరాను వాటర్ మ్యాన్‌ల ద్వారా కొనసాగించాలని కోరారు. గ్రామపంచాయతీలు జిహెచ్ఎంసిలో విలీనమైనప్పటికి జలమండలి ద్వారా నీటి సరఫరా చేయడం లేదని మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నారని తెలిపారు. జలమండలి నుంచి తగిన సిబ్బంది అందుబాటులో లేరని, పంచాయతీల నుంచి కొనసాగుతున్న వాటర్‌మ్యాన్‌లే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జడ్‌సీని కలిసిన వారిలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాసుగౌడ్, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, వేముల సంజీవగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు మేకల నర్సింగ్‌రావు, బబేతాల నర్సింగ్‌రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అక్బర్‌అలీ, మాజీ వార్డుసభ్యులు బూరుగు చంద్రశేఖర్‌గుప్తా, నాయకులు పనాల్న కొండల్‌రెడ్డి, అబ్బవతి నర్సింహ్మా, పోట్లచెరువు శ్రీరాములు, గోరకంటి రవీందర్, నాగభూషణంచారీ, ప్రసన్న, మేదరి సురేశ్, ఖలీల్, ఆనంద్‌రెడ్డి, సుబ్బారావు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంధాలయంలో నాలుగు కూలర్లు ఏర్పాటు చేయాలి

..అవసరాలు, అభిరుచులకు సంబంధించి పుస్తకాలు పెంచాలి

..గ్రంధాలయ పరిసరాలు పచ్చదనంతో ఉండేలా చూడాలి

..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్

..రికార్డుల తనిఖీలు..పాఠకులతో మాట్లాడిన వైనం

మేడ్చల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా గ్రంధాలయంలో పాఠకులకు ఎండలతో ఇబ్బందులు పడకుండ ఉండటానికి నాలుగు కూలర్లు ఏర్పాటు చేయాలని గ్రంధాలయ శాఖ సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ ఆదేశించారు. గురువారం మేడ్చల్‌లోని జిల్లా గ్రంధాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. గ్రంధాలయంలో ఉన్న పాఠకులతో ఆయన మాట్లాడారు. వారి అవసరాలను, అభిరుచులను, కావలసిన పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువరుల అభ్యర్థనల మేరకు నవలలు మరింత అందుబాటులో ఉంచాలన్నారు. పాఠకుల సౌకర్యార్థం నాలుగు కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రంధాలయాన్ని పచ్చదనంతో నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. చదువుతున్న పాఠకుల విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంధాలయ అభివృద్ధి కోసం ప్రతి నెల స్వయంగా సందర్శిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ నాగమణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఉన్న జిల్లా గ్రంధాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ సందర్శించి తనిఖీలు చేసిన దృశ్యం

నందిగామ అంబేద్కర్ కాలనీలో మంచినీటి బోరు బావి వద్ద దుస్థితి.

తాగునీటి నల్లా.. ఉండొచ్చా ఇలా..?

ప్రజా ప్రతినిధులు.. అధికారులు స్పందించండి

నందిగామ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మంచినీటి బోరు బావి వద్ద పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారిన పట్టించుకునే దిక్కే కరువైందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి బోరు బావి వద్ద చెత్తా,చెదారం, ప్లాస్టిక్ కవర్లు మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజలుతూ రోగాలు వ్యాప్తి చెందడానికి ఆస్కారంగా మారింది. ప్రజా ప్రతినిధులు, పంచాయతీ పారిశుద్ధ సిబ్బంది స్పందించి వెంటనే మంచినీటి నల్ల వద్ద శుభ్రం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

ధారూర్, ఏప్రిల్ 30, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ధారూర్ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని గురుదొట్ల (ఊరెంటే తండా), కుక్కింద గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం నాగసమందర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రిస్టియన్ చర్చిని ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాజిదా బేగం, హౌసింగ్ డి.ఇ సాజిద్, ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, డి.సి.సి జనరల్ సెక్రెటరీ బాబా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాములు, మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, బుజ్జయ్య గౌడ్, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రిబ్బన్ కట్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

పాతబస్తీలో 11 కేవీ ఫీడర్‌ను ప్రారంభించిన ఎస్ఈ శ్రీనివాస్

చార్మినార్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :
సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని టిజిఎస్‌సిడిసిఎల్ సిఎండి ఆదేశాల మేరకు సౌత్ సర్కిల్ ఎస్ఈ టి.శ్రీనివాస్ చార్మినార్ డిఈఎం. శ్రీధర్‌తో కలిసి గురువారం 11 కేవీ హోలీ టౌన్ స్కూల్ విద్యుత్ ఫీడర్‌ను ప్రారంభించారు.కొత్త ఫీడర్‌ను ప్రారంభించటం వల్ల 33/11 కేవి చందూలాల్ బారాదరిలోని 11 కేవీ ఐటిఐ కాలనీ ఫీడర్‌పై ఉన్న అధిక లోడుతగ్గుతుందని ఎస్ఈ శ్రీనివాస్ తెలిపారు.దాదాపు 75 లక్షల రూపాయల వ్యయంతో ఒక కిలో మీటర్ డబుల్ రన్ అండర్ గ్రౌండ్ కేబుల్ వేశారు.ఈ కేబుల్ వల్ల అంజాదుల్లా బాగ్, బిలాల్‌నగర్, నవాజ్ ఫంక్షన్ హాల్ కాలనీ తదితర ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ మెరుగైన విద్యుత్ సరఫరా ఉంటుందని ఎస్ఈ శ్రీనివాస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్,సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్,చందూలాల్ బారాదరి ఏఈ షబ్బీర్ అహ్మద్,సిబిడి ఏఈ శ్రీనివాస్,కాంట్రాక్టర్ సర్వర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వైద్య శిబిరంలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ రాజేష్ కుమార్

చార్మినార్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :
వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బహదూర్ పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు.హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు తిరుపతి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాలిబండలోని మార్వాడీ భవనం లో గురువారం ఏర్పాటు చేసినఉచిత ఆక్యు ప్రెషర్,మాగ్నెటిక్ తెరఫీ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎస్.ఎస్.లోహియా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్, జ్యోతిశెట్టి,బిలాల్,నవీన్,దినేష్,వంశీ యాదవ్,అలీఖాన్, షాజన్, ఆనంద్.రాజు పాల్గొన్నారు.ఈ నెల 6వ తేదీ వరకు వైద్య శిబిరం కొనసాగుతుంది.

ఎస్ఎస్‌సి టాపర్లకు సత్కారం

అత్తాపూర్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :
రాజేంద్రనగర్ మండలంలో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. 10వ తరగతి ఫలితాల లో రాజేంద్రనగర్ మండలంలోని అత్తాపూర్ పాఠశాల తెలుగు మీడియం విద్యార్థి మహేష్ 548 సాధించి మండల స్థాయిలో అత్యధికం మార్కులు సాధించారు, అలాగే రూపశ్రీ 508 మార్కు లు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.శుక్రవారం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత విద్యార్థుల ను అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈ ఓ మాట్లాడుతూ....ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నానని నిరంతరం చదువులో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ, వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తించుకొని, వాటిని సాధించేందుకు గట్టి పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పిఆర్టియు రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రజియా బేగం, పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కృషి చేయాలి

-రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



అత్తాపూర్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :
ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలకు చేరే విధంగా యుసిడి సిబ్బంది పని చేస్తూ మహిళ సాధికారతకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో యుసిడి టీమ్‌తో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జోన్‌లో జరుగుతున్న యుసిడి కార్యకలాపాలపై సమగ్రంగా చర్చించారు.ప్రత్యేకంగా, స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి మరిన్ని ఎస్‌హెచ్‌జి గ్రూపులను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.99 డేస్ ఆఫ్ యాక్షన్ ప్లాన్" కార్యక్రమం కింద ఇప్పటివరకు జోన్‌లో మొత్తం 195 ఎస్‌హెచ్‌జి గ్రూపులు ఏర్పాటు చేయబడినట్లు తెలియజేశారు. ఈ సంఖ్యను మరింత పెంచడానికి వార్డ్ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.అలాగే, మహిళల ఆర్థిక సాధికారతకు ఎస్‌హెచ్‌జి కీలకంగా మారాలని, ప్రతి అర్హ కుటుంబాన్ని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, యుసిడి సిబ్బంది పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

అత్తాపూర్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :
ఇంట్లో నుండి వెళ్లిన ఓ యువతి అదృశమైన ఘటన రాజేంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం....రాజేంద్రనగర్ మాణిక్యం కాలనీలో నివాసం ఉండే వెంకటేష్ కుమార్తె అన్నాసారం కళ్యాణి (19) ఈనెల 28 ఉదయం ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ఆచూకి లభించకపోవడంతో రాజేంద్రనగర్ పోలీసులు స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జనగణనలో ఖచ్చితమైన డేటా లేకుంటే నష్టం : గుజ్జ సత్యం

హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త
రాష్ట్రంలో ప్రారంభమైన జనగణన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై బీసీ వర్గాల్లో చర్చలు ముమ్మరమవుతున్నాయి. డిజిటల్ విధానంలో సాగుతున్న ఈ ప్రక్రియ భవిష్యత్ సంక్షేమ విధానాలపై నేరుగా ప్రభావం చూపనున్న నేపథ్యంలో సామాజిక వర్గాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బీసీల వాస్తవ పరిస్థితులు గణాంకాల్లో ప్రతిబింబిస్తాయా లేదా అన్నది కీలకంగా మారింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ 'బీసీల వాస్తవ పరిస్థితులు ప్రభుత్వానికి తెలియాలంటే ఖచ్చితమైన డేటా తప్పనిసరిఅని, గతంలో సరైన గణాంకాలు లేకపోవడం వల్ల అనేక వర్గాలు నష్టపోయాయని పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కులగణనలో చిన్న తప్పిదం కూడా రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఇది కేవలం ఆన్‌లైన్ నమోదు కాదు..భవిష్యత్ విధానాల బేస్ అని పేర్కొన్నారు. బీసీల సామాజిక, ఆర్థిక స్థితి సరిగ్గా ప్రతిబింబించాలంటే ప్రజలే ముందుకు వచ్చి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ అవగాహన, ఇంటర్నెట్ సౌకర్యాల లోపం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. వీజీఆర్ నారగోని మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం భవిష్యత్ అభివృద్ధి దిశను నిర్ణయిస్తుందని అన్నారు. తప్పు డేటా ఆధారంగా తీసుకునే నిర్ణయాలు సమాజానికి నష్టం చేస్తాయి. అందుకే ప్రతి వ్యక్తి సరైన సమాచారం ఇవ్వాలి, అని సూచించారు. కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ, సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో డిజిటల్ అంతరాలు ప్రధాన సవాలుగా మారుతున్నాయని అన్నారు. ఇంటర్నెట్, డిజిటల్ అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది నమోదు చేయలేకపోతున్నారు. గ్రామ స్థాయిలో వలంటీర్లు, హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు మే 11లోగా ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని, అనంతరం ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ధృవీకరిస్తారని తెలిపారు. హెల్ప్‌లైన్ 1855 కూడా అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా ఓబీసీ ఇన్‌చార్జ్ సూర్యనారాయణ, అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు రాములు యాదవ్, సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డా.రాజ్నారాయణ ముదిరాజ్, మట్ట జయంతి గౌడ్, పుష్పలీల గౌడ్, శివ యాదవ్, మహేష్ యాదవ్, జిల్లా నరేందర్, జయరాజ్ పాల్గొన్నారు.

జనగణనపై జరిగిన బిసి సంఘాల సమావేశంలో పాల్గొన్న గుజ్జ సత్యం, వీజీఆర్ నారగోని,కత్తి వెంకటస్వామి తదితరులు

భారతీయ సంస్కృతికి కళలు ప్రతీకలు

-పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త

చిక్కడపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ఎన్నో ఏళ్ళు విదేశీ పాలనలో ఉన్నా భారత దేశ సంస్కృతీ సంపద గా కళలు ప్రతీకలు గా నిలిచి ఉన్నాయని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై కథక్ కళా క్షేత్ర అధినేత పండిట్ నిర్వహణలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా దేశ శాస్త్రీయ నృత్య కళలు ప్రదర్శన జరిగింది సమీక్ష నందిని కథక్ నృత్యం అభినయ జ్యోతి నృత్యాలయ సంస్థ పద్మజ శిష్యులు భరత నాట్యం సంయుక్త ఘోష్ కథక్ నృత్యం నృత్యపురి డాన్స్ అకాడమీ గురువు సమిస్త శిష్య బృందం ఒడిస్సీ పేరిణి సందీప్ తన శిష్య బృందం తో పేరిణి కళా కృష్ణ శిష్యులు ఆంధ్ర నాట్యం మయూరి రాధ శిష్యులు కూచిపూడి నృత్యాలు చూడ ముచ్చటగా నర్తించారు ఈ సందర్భం గా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్ మాట్లాడుతూ కళలను జీవన విధానం గా మార్చుకోవాలని సూచించారు ప్రజలతో పాటు ప్రభుత్వం కూడా కళా సంస్థలకి సహకారం అందించాలని కోరారు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ విభిన్న ప్రాంతాల్లో వారి వారి సాంస్కృతిక నేపథ్యం లో నృత్య ప్రక్రియలు ఉన్నాయి అని తెలిపారు అన్ని ప్రాంతాల నృత్య ప్రక్రియలు ఒకే వేదిక పై కి అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భం గా తీసుకు రావడంలో ప్రసిద్ధి కథక్ కళా క్షేత్ర అని అభినందించారు ప్రఖ్యాత నాట్య కళాకారిణి సరళ కుమారి మాట్లాడుతూ నేడు కళా కారులు ప్రచారం కి అనేక మాధ్యమాలు ఉన్నాయి అన్నారు నృత్యం చేసే సమయం లో కళా కారులు సాహిత్యం లోని భావం తెలుసుకుని నిమగ్నం కావాలనీ సూచన చేశారు సంస్థ అధ్యక్షుడు కథక్ అంజి బాబు స్వాగతం పలికారు

నృత్య కళాకారులను సత్కరించిన దృశ్యం

నిమ్స్‌లో ముగిసిన రక్త మార్పిడి సేవల శిక్షణ శిబిరం

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 30, ప్రభాతవార్త:
నిమ్స్ హాస్పిటల్‌లోని ట్రామా బ్లాక్ ఆడిటోరియంలో ఏప్రిల్ 21 నుండి 29 వరకు నిర్వహించిన రక్త మార్పిడి సేవల రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం గురువారం ముగిసింది. ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్, ఇమ్యునోహెమటాలజీ విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. విభాగాధిపతి డా. సుధీర్ కుమార్ వుజిని నేతృత్వంలో ప్రొఫెసర్ డా. బి. శాంతి, అడిషనల్ ప్రొఫెసర్లు డా. మహేష్ కుమార్, డా. మురళీ కృష్ణ సెషన్లను నిర్వహించారు. సీనియర్ రెసిడెంట్లు డా. నీహారిక, డా. హర్షిత, డా. పుష్పజ, డా. శ్వేత, డా. మోనికతో పాటు ల్యాబొరేటరీ టెక్నీషియన్ బిడుగు శేఖర్ ల్యాబ్ డెమాన్‌స్ట్రేషన్ సెషన్ల లో పాల్గొన్నారు. సిద్ధాంతపరమైన అంశాలతో పాటు ప్రాక్టికల్ శిక్షణను సమర్థవంతంగా అందించారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ రక్త కేంద్రాల నుండి 66 మంది వైద్యాధికారులు, 94 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 65 మంది నర్సింగ్ సిబ్బంది కలిపి మొత్తం 225 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. బ్లడ్ బ్యాంక్ విధానాలు, అత్యవసర రక్తమార్పిడి పద్ధతులు, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్‌లోని నూతన సాంకేతికతలపై వారికి శిక్షణ ఇచ్చారు. డీజీహెచ్ ఎస్, టీజీఎస్ ఏసీఎస్, ఎస్‌బీటీసీ, ఎన్‌బీటీసీ సంస్థల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమాన్ని టీఎస్బీటీసీ సభ్య కార్యదర్శి డా. రవి కుమార్, టీజీఎస్ఏసీఎస్ నుండి డిప్యూటీ డైరెక్టర్ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సర్వీసెస్ డా. కృష్ణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్స్ ,టెక్నీషియన్స్, నర్సింగ్ స్టాఫ్, నిమ్స్ బ్లడ్ సెంటర్ నుంచి టెక్నికల్, నర్సింగ్ విద్యార్థులు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో నిమ్స్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తూ పదవీవిరమణ పొందిన ఉద్యోగులను నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప సన్మానించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతి వీర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ దయాకర్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, డా. మార్త రమేష్, హెచ్ఆర్‌డి స్టాఫ్ ఏ ఎన్ జ్యోతి శైలజ, శాంతి, కేజియా వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు వారి బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని సత్కరించారు.

పదవీవిరమణ పొందిన ఉద్యోగులతో డాక్టర్ నగరి బీరప్ప తదితరులు.

నేత్రపర్వంగా విద్యాపరంపర జాతీయ శాస్త్రీయ నృత్యోత్సవం


జ్యోతిప్రకాసనంచేసి నృత్యోత్సవాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

నాంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :
ప్రాచీన కాలం నుండి పారంపర్యంగా వస్తున్న భారతీయ శాస్త్రీయ నృత్యకళలను ప్రోత్సహిస్తూ భావితరాలకు అందించాలని ప్రముఖ యక్షగాన కంఠీరవ నాట్యగురు డా. పసుమర్తి శేషుబాబు అన్నారు. అంతర్జాతీయ నృత్యదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ నృత్యశిక్షణా సంస్థ గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో విద్యాపరంపర శీర్షికన జాతీయ శాస్త్రీయ నృత్యోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డా. పసుమర్తి శేషుబాబు విశిష్ట అతిథులు లయన్ డా. సత్యనారాయణ సంగిశెట్టి, పద్మాకళ్యాణ్, పసుమర్తి ఉదయ్‌భాస్కర్ తదితర అతిథులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి నృత్యోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. తరచు ఇలాంటి గురుశిష్య సంప్రదాయాన్ని చాటిచెప్పేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం హర్షదాయకమన్నారు. మున్ముందు మరిన్ని ప్రతిష్టాత్మక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సభకుముందు విద్యాపరంపర జాతీయ శాస్త్రీయ నృత్యోత్సవంలో ప్రముఖ గురువులు పద్మకళ్యాణ్, డా. బి.కిరణ్మయి, డా. జ్యోతిశేఖర్, స్నేహశర్మ, సుధారాణి, శ్రీలక్ష్మి శంకరి, పసుమర్తి సాయిదీపిక శిష్యులు పలుఅంశాలను అద్భుతంగా ప్రదర్శించి కళాప్రియులను, ఔత్సాహిక ప్రేక్షకులను తన్మయుల్ని చేశారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్‌గా శ్రీధర్

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ (ఎఫ్ఏసీ)గా అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి శ్రీధర్ ఉత్తర్వులను అందుకున్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు.ఇదిలా ఉండగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్‌గా నియమితులైన సి.శ్రీధర్‌కు మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది. శ్రీధర్ నేతృత్వంలో పెండింగ్ పనులన్నీ సకాలంలో పూర్తి కానున్నాయని మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం ఉన్న ఉన్నతాధికారి, శ్రీధర్ కమి షనర్‌గా నియమితులు కావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.మినిస్టీరియల్ స్టాఫ్ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్న ఆశాభావాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ వెలిబుచ్చారు.


బాధ్యతల స్వీకరిస్తున్న సి.శ్రీధర్

ప్రజా సమస్యలపై స్పందించండి

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :
జీహెచ్ఎంసి చార్మినార్ జోన్, నూతన జోనల్ కమిషనర్ కె.సత్యనారాయణ గురువారం వివిధ విభాగాల అధికారులతో సమావేశమైయ్యా రు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, మలేరియా, వీధి దీపాలు, యూసీ డీ తదితర విభాగాల అధికారులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహిం చారు. అభివృద్ధి, నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, కచ్చామోరీలు, నాలాల నిర్వా హణ, దోమల సమస్య, పట్టణ పేదల సంక్షేమం, స్వయం సహాయక సంఘాలపై చర్చించారు. ఈ సందర్భంగా జెడ్సి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమ స్యలపై తక్షణమే స్పందించాలన్నారు. సమావేశంలో అధికారు లు ఇందిరా, ఈఈ షేక్ సనావుద్దీన్, యాదగిరి, మాధవి, శ్రీనివాస్, వెంకట్ రాజు, నవీన్ కుమార్, రంజిత్ కుమార్ రెడ్డి, శ్రీరాములు, సత్యనారాయణ రెడ్డి, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.


నర్కి పూల్‌బాగ్‌లోని తన కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమావేశమైన నూతన జెడ్సి సత్యనారాయణ

బిసిల డిమాండ్లపై ప్రధాని మోదీ ప్రకటన చేయకపోతే పర్యటనను అడ్డుకుంటాం

హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం కులగణనతోపాటు బిసిలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు, కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. లేని పక్షంలో సహించేది లేదని హెచ్చరించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నరేం ద్రమోదీ ప్రధాన మంత్రి అయిన తరువాత బిసిల పరిస్థితి పొయ్యి మీద పెనం మంటల్లో పడ్డట్టు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బిసిల డిమాండ్లను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బిసిల రిజర్వేషన్‌లు 42 శాతంకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. మోదీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే ముందు బిసిల డిమాండ్లపై ప్రకటన చేసి రావాలని ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆయన పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. మే నెల 2వ తేదీన అన్ని రాజకీయ పార్టీలు, బిసి సంఘాలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, మే 9న ప్రధాని పర్యటను వ్యతిరేకిస్తూ ఇందిరాపార్కు వద్ద 'మహా నిరసన' కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కేటాయించకుండా చేతులు దులుపుకోవాలని చూస్తే రాష్ట్రంలోని కోట్లాది మంది బిసి సహించేది లేదన్నారు. ఈ సమావేశానికి బిసి విద్యార్థి జెఎసి చైర్మన్ వేముల రామకృష్ణ అధ్యక్షత వహించగా, బిసి నేతలు గుజ్జ కృష్ణ, నాగుల శ్రీనివాస్‌యాదవ్, కోలా జనార్దన్, జక్కుల వంశీకృష్ణ, సతీష్, నాగేష్; నందగోపాల్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న బిసి నేతలు మధుసూదనాచారి , సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణ తదితరులు

ప్రతి విద్యార్థికి అత్యున్నత ప్రమాణాలతో విద్య అందించడమే లక్ష్యం

- మంత్రి వివేక్ వెంకటస్వామి

-అంబేద్కర్ కాలేజీకి జాతీయ గౌరవం.. విద్యాక్షేత్రంలో అరుదైన మైలురాయి

చిక్కడపల్లి ఏప్రిల్ 30, ప్రభాతవార్త : నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న డా. బి.ఆర్. అంబేద్కర్ డిగ్రీ కాలేజీకి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. ఎడ్యుకేషనల్ వరల్డ్ జ్యూరీ అవార్డ్స్‌లో భాగంగా వైవిధ్యం, ఇంక్లూషన్, సమానత్వం, ఈక్విటీ ఛాంపియన్ విభాగంలో దేశవ్యాప్తంగా 6వ ర్యాంకును కైవసం చేసుకోవడంపై కాలేజీ చైర్మన్, రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హర్షం వ్యక్తం చేశారు. గురువారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ఈ విజయం కేవలం ఒక ర్యాంకు మాత్రమే కాదని, బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కలలుగన్న సామాజిక సమతుల్యతను సాధించే దిశగా బలమైన అడుగు అని పేర్కొన్నారు. వైవిధ్యం, సమానత్వం లో 6వ ర్యాంకు రావడం గర్వకారణం. కులమతాలకు అతీతంగా ప్రతి విద్యార్థికి అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామనే దానికి ఇదే నిదర్శనమని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కాలేజీ సీఈఓ, డైరెక్టర్, ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ సభ్యుల అంకితభావాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ అవార్డు తమపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మన కాలేజీని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కారస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్, సెక్రటరీ (బెల్లంపల్లి ఎమ్మెల్యే) జి. వినోద్, బోర్డు సభ్యులు పాల్గొని కాలేజీ సాధించిన ఘనతను కొని యాడారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే వినోద్ తదితరులు

జూనియర్ అసిస్టెంట్ పదవీ విరమణ

యాదగిరి దంపతులకు సత్కారం

అల్వాల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: మెడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన ఆముదాల యాదగిరి ఉద్యోగ విరమణ మహోత్సవం ఘనంగా జరిగింది. మూడు దశాబ్దాలకు పైగా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధులు, థర్డ్ జెండర్ విభాగంలో ఆయన సేవలు అందించారు. లోతుకుంట ఇందిరాగనర్ రాఘవరావు కమ్యూనిటీ హాల్‌లో ఐసిడిఎస్ అల్వాల్ ప్రాజెక్టు, వికలాంగుల సంఘాలు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో యాదగిరి దంపతులను ఘనంగా సత్కరించారు. జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు.

అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు.

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 30, ప్రభాతవార్త:
బంజారాహిల్స్‌లోని ఇందిరానగర్ ప్రాంతంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శంకుస్థాపన చేశారు. రూ.1.43 కోట్ల వ్యయంతో జీ+2 అంతస్తుల భవనంగా ఈ కేంద్రాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి నర్సింహరావు, శ్రీనివాస్ గౌడ్, జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఏఈఈ వెంకటేశ్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

ఫోన్ స్నాచర్స్ ఆట కట్టించిన మహంకాళి పోలీసులు

24గంటల్లోనే నలుగురు నిందితులను అరెస్ట్. బైకులు,రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం

బేగంపేట ఏప్రిల్ 30,ప్రభాతవార్త :
నగరంలో వరస మొబైల్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముఠా సభ్యుల ఆటకట్టించారు మహంకాళీ పోలీసులు.కేవలం 24గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు బైకులు,రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బెంగుళూరుకు చెందిన పల్లె ప్రశాంత్ కుమార్ ఈ నెల 29న పని నిమిత్తం సికింద్రాబాద్ వచ్చాడు.ప్యాట్నీ ఎక్స్‌రోడ్డు నుంచి బస్సు దిగి నడుచుకుంటూ జేబీఎస్ వైపు వెళ్తున్నాడు.ఇదే సమయంలో నెంబర్ ప్లేట్ లేని యాక్టివాపై వచ్చిన ముగ్గురు దుండగులు ఆతని చేతిలోని మొబైల్ ను లాక్కొని పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసారు.సికింద్రాబాద్ జోన్ అడిషినల్ డీసీపీ జె.నర్సయ్య,ఏసీపీ శ్రీధర్,ఇన్స్‌పెక్టర్ రవికుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు.నిందితులలో నేరేడ్ మెట్ కు చెందిన ప్రధాన సూత్రధారి నడిగ రాకేష్ తో పాటు మోకటి అభినేష్‌ను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు బైకులు,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.మరో ఇద్దరు మైనర్లు ఉన్నారు. నడుస్తూ ఫోన్ మాట్లాడే వారే లక్ష్యంగా వీరు సెల్ ఫోన్ దొంగతనాలు చేస్తుంటారని,వీరిపై నగరంలోని వివిధ పోలీసు స్టేషన్లల లో 8కేసులు నమోదై ఉన్నాయన్నారు.నిందితుల నుంచి మూడు యాక్టివాలు,రెండు సెల్‌ఫోన్లు,స్వాధీనం చేసుకున్నారు.అత్యంత వేగంగా కేసును ఛేదించిన డిఎస్పై ప్రసాదరెడ్డి,ఎస్పై సందీప్ రెడ్డి క్రైం సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

సమ్మర్ క్యాంప్‌లతో విజ్ఞానం, వినోదం

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :
వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పలు శిక్షణలు నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సమ్మర్ క్యాంప్‌ను జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,డిసి సురేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్ గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వం వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని శిక్షణ శిబిరాలను ప్రారంభించిందన్నారు.సమ్మర్ క్యాంప్‌లో ఆటలు,యోగా,డ్రాయింగ్ వంటివి విద్యార్థులకు నేర్పిస్తారని ప్రతి విద్యార్థి సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సెంట్రల్ ఉద్యోగి ఒకరు.. వాటర్ బిల్ పేరుతో మరొకరు

- సైబర్ నేరస్థుల వలలో చిక్కుకున్నారు.

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 30, ప్రభాతవార్త:
బంజారాహిల్స్ పరిధిలో ఆన్‌లైన్ మోసాల ఘటనలు పెరుగుతున్నాయి. తాజాగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మోసగాళ్ల బారినపడి మొత్తంగా రూ.80 వేలకుపైగా నష్టపోయారు. ఈ మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పెట్టుబడి పేరుతో మోసం
బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని ఇన్‌కమ్ ట్యాక్స్ క్వార్టర్స్‌కు చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి బ్రజేష్ మీనా (30) టెలిగ్రామ్‌లో విఐపి గ్రూపు పేరుతో ఉన్న గ్రూప్ ద్వారా మోసపోయాడు. ఏప్రిల్ 28న ఆ గ్రూప్‌లో వచ్చిన ప్రకటనను నమ్మి ఒక వ్యక్తితో సంప్రదింపులు జరిపాడు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిస్తామని, అధిక లాభాలు వస్తాయని చెప్పి మొదట రూ.25,000 బదిలీ చేయించారు. అనంతరం లాభాలు వచ్చాయని చెప్పి, వాటిని పొందాలంటే బ్రోకర్ ఛార్జీలు పేరిట మరో రూ.30,000 చెల్లించాలని కోరారు. అలా మొత్తం రూ.55,000.05 చెల్లించిన తర్వాత మోసగాళ్లు స్పందించడం మానేశారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

వాటర్ బిల్ పేరిట మోసం
మరో ఘటనలో బంజారాహిల్స్ రోడ్ నెం.2లోని ఇందిరా నగర్‌కు చెందిన భవాని సునీల్ లాల్ (34) వాటర్ బిల్ పేరిట మోసపోయాడు.ఏప్రిల్ 27న హైదరాబాదు మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ పేరుతో ఒక మెసేజ్ వచ్చిందని, బిల్ చెల్లించకపోతే నీటి కనెక్షన్ నిలిపివేస్తామని హెచ్చరించారు. మొదట రూ.13 చెల్లించమని చెప్పి, తరువాత ఒక ఏపీకే ఫైల్ పంపించి, దాన్ని డౌన్‌లోడ్ చేయాలని సూచించారు. అది నమ్మి డౌన్‌లోడ్ చేసి డెబిట్ కార్డు వివరాలు నమోదు చేయగానే ఖాతా నుంచి నాలుగు విడతల్లో మొత్తం రూ.25,004 డెబిట్ అయ్యాయి. విషయం తెలు సుకున్న బాధితుడు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : బుధవారం నార్సింగి పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో ఉన్న ఆదిత్యా విల్లాస్ సమీపంలో ఓ పురుషుడి మృతదేహం ఉందని స్థానికులు గుర్తించి 100.కు ఫోన్ చేసి సమాచారం అందించారు. 100.నుంచి నార్సింగి పోలీసులకు ఈ విషయం తెలిసింది. నార్సింగి పెట్రోలింగ్-3 వాహనంలో విధులు నిర్వహిస్తున్న రవీందర్, రమేష్‌లు ఇద్దరు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదే హం ను పరిశీలించారు. మృతుడి ఒంటిపై లేత గోదుమ రంగు చొక్కా, ముదురు మెరూన్ రంగు ప్యాంట్ ఉన్నాయని, మృతుడు 50-55. సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉంటాడని తెలిపారు.

ఆకృతి అసోసియేట్ ఆఫీసును ప్రారంభిస్తున్న దృశ్యం

ఆకృతి అసోసియేట్స్ ఆఫీసును ప్రారంభించిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్

షాద్‌నగర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : షాద్ నగర్ పట్టణంలో 27 వార్డులో న్యూ సిటీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి అసోసియేట్స్ ఆఫీసును ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్ మురళీమోహన్(అప్పి), పెంటయ్య, రాజు నాయక్, దిలీప్, చందు, మధువలు యాదవ్, చందు నాయక్, కరుణాకర్ మంగ మధు, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

మన్మరి గ్రామ సర్పంచ్ బందయ్య

షాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మన్మరి గ్రామ సర్పంచ్ బందయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని మన్మరి గ్రామంలో గురువారం గ్రామస్తుల సాగునీటి కోసం బోరుబావిని తగ్గించి మోటర్ బిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అనుకూలంగా మౌలి కవసతులు కల్పించి, సమస్యలు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ వంతంగా తీర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేగరి శంకరయ్య, గ్రామ సెక్రటరీ శివకుమార్ గౌడ్, వార్డు సభ్యులు గుడిసె నరేష్, ఎర్రవల్లి రాజు, దండు నర్సింలు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామస్తులు ఈడిగి యాదయ్య, కావలి యాదయ్య, గాలయ్య, రాజలింగం, పి. రాంరెడ్డి, పి. భూపాలరెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్మరి గ్రామంలో బోరు బావిలో మోటర్ బిగించిన దృశ్యం

సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

షాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : సమతుల్య ఎరువుల వినియోగంపై

రేగడి దోస్వాడలో సమతుల్య ఎరువుల వినియోగ అవగాహన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. పి. రత్నకుమార్, డా. కె. రమేశ్, ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్

రైతులకు అవగాహన అవసరమని వ్యవసాయ శాస్త్రవేత్తలు శాస్త్రవేత్తలు డా. పి. రత్నకుమార్, డా. కె. రమేశ్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ అన్నారు. మెరా గామ్ మేర గౌరవ్ కేంద్ర ప్రభుత్వ పథకం కార్యక్రమంలో భాగంగా నూనె గింజల పరిశోధన సంస్థ (రాజేంద్రనగర్, హైదరాబాద్) ఆధ్వర్యంలో షాబాద్ మండలం రేగడి దోస్వాడ గ్రామంలో సమతుల్య ఎరువుల వినియోగంపై గురువారం రైతులకు శాస్త్రవేత్తలు డా. పి. రత్నకుమార్, డా. కె. రమేశ్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూమి పరీక్షలు నిర్వహించి పోషక లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పోటాష్, ఉదజని స్థాయి వంటి అంశాలపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. అలాగే భూమి సారవంతం పెంచేందుకు పశువుల ఎరువు, పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి భూమిలో కలియదున్నడం, జీవన ఎరువుల వినియోగం, పంట మార్పిడి, చెరువు మట్టి వంటి పద్ధతులు పాటించాలని తెలిపారు. సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, నేల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణ పద్ధతులు వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాగు విధానాలు, సేంద్రియ ఎరువులు, పురుగుమందుల తయారీపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావని రమణ రెడ్డి, రైతులు మాధవ రెడ్డి, అర్ద మల్లారెడ్డి, రంగారెడ్డి, రాజారత్నం, రామారావు, మధుసూదన్ రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే

చేవెళ్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : చేవెళ్ల మండలం హస్తేపూర్ గ్రామంలో

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే

నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. అదేవిధంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి మాట్లాడారు. హస్తేపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను, అలాగే రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. ఒక ఇల్లు అంటే కేవలం గోడలు కాదని అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు బలమైన పునాది. అలాగే గ్రామ అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సీసీ రోడ్డుతో ప్రజలకు రాకపోకలు సులభం అవుతాయి, గ్రామ అభివృద్ధికి ఇది మరో అడుగు ముందుకు. దామరగిద్ద వార్డులో కూడా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. పట్టణం అయినా, గ్రామం అయినా ప్రతి ఒక్కరికీ సమానంగా అభివృద్ధి చేరాలని మా ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఇడబ్ల్యుఎస్‌కాలనీలో జెసిబి డ్రైవర్ అదృశ్యం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: భార్య, అత్తామామలతో గొడవపడి ఓ జేసీబీ డ్రైవర్ ఇంటి నుంచి వెళ్లిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ డివిజన్ ఇడబ్ల్యూఎస్‌కాలనీకి చెందిన వరికుప్పల రాజు (25) జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఏప్రిల్ 27న భార్య, అత్త మామలతో గొడవపడి మనస్థాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు రాజు ఇంటికి రాకపోవడంతో అతని తల్లిదండ్రులు అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. ఈమేరకు డ్రైవర్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

హనుమాన్ ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

దుద్యాల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని హకీంపేట్‌లో పునర్నిర్మితమైన హనుమాన్ ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుండి ఆవాహిత దేవత పూజలు, గర్తన్యాసం, బీజన్యాసం, యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మూలమంత్ర హోమాలు, నేత్రోన్మిలనం, పూర్ణాహుతి, మహాబలిహరణం, హారతి, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం, బ్రాహ్మణ సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ముంగిట భారీ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు.

అనంతరం యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ ఆలయ పునర్నిర్మిత ధాత నరసింహారెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మల్లికార్జున ముత్య (అప్పాజీ), విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,

నూతన హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనలో భక్తులు..

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎంపి డీకే అరుణ..

ధ్వజస్తంభం ప్రతిష్టాపన దృశ్యం..

వికారాబాద్, నారాయణపేట జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు రాజేష్ రెడ్డి, వార్ల విజయ్ కుమార్, సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం, దుద్యాల్, బొంరాస్ పేట్ మండలాల నాయకులు, ప్రజలు విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఆంజనేయ స్వామి దేవాలయ పున ప్రారంభ మహోత్స వములో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో భక్తి పరవశాన్ని నెలకొల్పారు.

కోటి 50 లక్షల సొంత డబ్బులతో ఆలయాన్ని పునర్ నిర్మించిన కీర్తిశేషులు గజ్జెల శారద, బాల్ రెడ్డి కుటుంబ సభ్యులను, సర్పంచ్ రవీంద్ర నరసింహారెడ్డిని విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, గ్రామస్తులు అభినందించారు..

ఎస్సీజనాభా గణంకాల్లో జరిగిన లోపాలను సరి చేయాలి : సంకి రవిందర్

కంటోన్మెంట్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) జనాభా గణంకాల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని జాతీయ,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమీషన్‌లకు ఫిర్యాదు చేసినట్లు వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబు తెలిపారు. గురువారం మహేంద్ర హిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనగణనలో జరిగిన లోపాలపై దర్యాప్తు చేయాలని,రాబోయే జనగణనకు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంపై అవగాహన సదస్సులు చేపట్టాలన్నారు. గణంకాల దృవీకరణకు బలమైన క్రాస్ చెకింగ్ విధానం చేపట్టాలన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు న్యాయమైన ప్రతినిధి ఏర్పాటు చేయాలన్నారు. కంటోన్మెంట్‌లో నియోజకవర్గంలో మాల,మాదిగ, అర్వమాల వంటి ఎస్సీ ఉపకులాలు 4వ వంతు జనభగా ఉన్నాయని తెలిపారు. అందు వల్ల తగ్గుదల గణంకాలు అనుమానస్పదంగా ఉన్నాయన్నారు. వత్యాసాలు,సంక్షేమ పథకాలు, విధాన ప్రాణాళిక,సామాజిక న్యాయంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని తెలిపారు. తన ఫిర్యాదు మేరకు ఎస్సీ కమీషన్ స్పందించి జనగణ ఉన్నతాదికారులకు,జిహెచ్ఎంసి కమిషనర్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. 10 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఎస్సీ కమీషన్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. 2001 నుంచి 2011 మధ్య కాలంలో 5.72 శాతం పెరిగినప్పటికి ఎస్సీ కులాల జనాభా 25.39 శాతం తగ్గినట్లు నివేదికలు పంపడం సరైంది కాదన్నారు. ఈ తప్పిదాలను సరి చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వికాస్ మంచ్ ప్రతినిధులు జి. రమేష్, సాయికుమార్,అంబాల శ్రీనివాస్, సంతోష్, నవీన్,మహేష్, దామోదర్,క్రిష్ణ,మహ్మద్ ఘనీ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ తదితరులు

బౌరంపేట్ సింహపురి కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

దుండిగల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో బౌరంపేట్ డివిజన్ పరిధిలోని సింహపురి కాలనీలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో కలిసి చర్యలు ప్రారంభించారు. గత నెలలో కాలనీ వాసులతో కలిసి మల్కాజ్గి రి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ని కలసి అండ ర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఐమాస్ లైట్లు, బోర్‌వెల్ వంటి ముఖ్య అవ సరాలను వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, వెంటనే వాటి మంజూరు కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో గురువారం ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్న రెండు ఐమాస్ లైట్ పోల్స్, ఒక బోర్‌వెల్‌కు కాలనీ వాసులతో కలిసి మార్కింగ్ చేయడం జరిగింది. దీని వల్ల కాలనీలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌకర్యాలు కలగనున్నాయని స్థానికులు ఆనం దం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ కి, అలాగే బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు ఓపెన్ టు స్పేస్, పార్క్ స్థలాలపై జరిగిన అక్రమ కబ్జాలను అధికారులు తొలగించారు. అనంతరం ఆ ప్రాంతాలను పరిశీలించిన పీసరి కృష్ణారెడ్డి, వాటికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధీనంలో భద్రపరచాలని అధికారులను మీడియా ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోశాధికారి కొమ్ము ప్రశాంత్‌తో పాటు స్థానికులు నల్ల రాజిరెడ్డి, పరికి ప్రమోద్ కుమార్, సాయి కిరణ్, శివ, నరేందర్, మహేష్, తారక్, వెంకటరత్నం, అశోక్, సురేష్, ప్రవీణ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్‌కు మార్కింగ్ చేస్తున్న దృశ్యం

మే 5న రవీంద్రభారతిలో "కుమ్మరి సర్పంచ్'ల అభినందన సభ

-బిసి సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగెం సూర్యారావు

హైదరాబాద్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కుమ్మరి కుల ముద్దుబిడ్డలు 94 మంది సర్పంచులుగా గెలుపొందారు వారికి మే 5వ తేదీన ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతి హైదరాబాద్ లో తలపెట్టిన సర్పంచుల అభినందన సభను విజయవంతం చేయాలని బీసీ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగెం సూర్యారావు గురువారం పిలుపునిచ్చారు. గురువారం మీడియా సెంటర్లో జరిగిన సమావేశంలో మే 5న జరిగే అభినందన సభ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ సూర్యారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరులు ఆర్థికంగా,రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారనీ తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరి కులానికి చెందవలసిన హక్కుల కోసం నిరంతరం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందన్నారు. మన జాతి మనుగడ కోసం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి కుమ్మర కులానికి రావలసిన హక్కులను ప్రభుత్వం నుండి సాధించే దిశగా పోరాటం కొనసాస్తామన్నారు. బీసీ సమాజ్ యూత్ సెక్రటరీ కొల్లూరి అర్జున్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాజకీయంగా ఎదగలే దని ..కుమ్మరి సమాజం భవిష్యత్తులో తప్పనిసరిగా చట్టసభల్లో స్థానం సంపాదించే వరకు ఈ ఉద్యమం నడుస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సమాజ్ గౌరవ అధ్యక్షుడు శివార్చక విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి మోదల శ్రీనివాససాగర్, సర్పంచుల అభినందన సభ ఆహ్వాన కమిటీ సభ్యులు కుమ్మరి లక్ష్మీ నారాయణ, మల్లెల ఉషారాణి, నిమ్మలూరి శ్రీనివాస్, కర్ణల శ్యాంకుమార్, గి.రీ.శ్రీనివాస్, ఆషాడపు దేవేందర్, కుమ్మరి శ్రీనివాస్, కొత్తపల్లి గంగాధర్, కుమ్మ రి సాయిలు, తోటపల్లి బాలామణి, కుమ్మరి బుగ్గన్న, కే. శివ గంగ గుడిపల్లి, ఎన్ మల్లికార్జున్, కుమ్మరి రమేష్ బాబు, సందుగారి శ్రీనివాస్, మధు నాగుల మహేందర్ తదితరులు

సూరారం జెడ్పీ పాఠశాలలో టెన్త్ టాపర్లకు సత్కారం

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సూరారం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులై మొదటి, రెండవ స్థానాలు సాధించిన విద్యార్థులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ దేవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి ప్రైజ్ మనీ, పుస్తకాలు, వాటర్ బాటిల్స్‌ను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో వెంకట్ రామ్ నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, డేవిడ్, చంద్రశేఖర్, విక్రమ్ రెడ్డి, ప్రసాద్, విక్రమ్, అనేఫ్, వికాస్, సాయి కుమార్, శివ, చంటి, సలీం తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులకు ప్రైజ్ మనీ అందజేస్తున్న దృశ్యం

2బిహెచ్‌కే కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

నిజాంపేట్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

బాచుపల్లి మండలం నిజాంపేట్ గ్రామంలోని 2బిహెచ్‌కే కాలనీలో ఈ నెల 30న పౌర హక్కుల దినోత్సవ కార్యక్ర మం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారి ఉమా మహేశ్వర్ రెడ్డి, సహాయ కమిషనర్ జైరాజ్, నీటి సరఫరా శాఖ సహా య ఇంజనీరు సౌమ్య, పోలీసు శాఖ అధికారులు, రెవె న్యూ పరిశీలకులు భాను చందర్, మల్లేశ్వర్ రావు, తపాలా శాఖ ప్రతినిధి పవిత్ర తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై జరిగే అన్యాయాలు, వారి సంక్షేమ పథకాలు, పిల్లలకు ఉచిత విద్య, విదేశీ విద్యావకాశాలపై అవగాహన కల్పిం చారు. అలాగే 2బిహెచ్‌కే కాలనీలో నీరు, డ్రైనేజీ, విద్యు త్, పారిశుధ్యం వంటి సమస్యలతో పాటు శాంతిభద్రతల అంశా లపై కూడా విస్తృతంగా చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు గమనించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పౌర హక్కుల దినోత్స వంలో మాట్లాడుతున్న అధికారులు

ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన తహశీల్దార్ రత్నం

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: అమీర్‌పేట లోని కుమ్మరి బస్తీలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని అమీర్‌పేట తహశీల్దార్ డి. రత్నం ముఖ్య అతిథిగా విచ్చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, ఆరోగ్య పర్యవేక్షకుడు ఎం. డి. అలీ పాషా, ఏఎన్ఎం విజయలక్ష్మి మ్మ, ఆశా కార్యకర్తలు విజయభారతి, ప్రమీల, పారిజాత, జీహెచ్ఎంసీ సిబ్బంది వినయ్, రవి, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

5న సామూహిక నిరాహార దీక్షలకు టిజిఈజెఏసి పిలుపు

నిజాంపేట్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికు లు, ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ స్యల పరిష్కారం కోసం మే 5వ తేదీన తెలం గాణ రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో సామూ హిక నిరాహార దీక్షలను నిర్వహించనున్నట్లు టీజీఈజేఏసీ గురువారం ఓ పత్రికా ద్వారా ప్రకటించింది. 206 సంఘాలతో కూడిన సం యుక్త చర్య సమితి విస్తృత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ కార్యక్ర మం చేపడుతున్నట్లు నాయకత్వం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్ర మం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించనున్నారు. జిల్లా అధ్యక్షు లు, సమన్వయకర్తలు, సంఘాల బాధ్యులు ప్రతి జిల్లా కేంద్రంలో కనీసం 100 మంది నిరాహార దీక్షలో పాల్గొనేలా, అలాగే కనీసం 3000 మంది సామూహిక నిరసనలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా 63 సాధారణ డి మాండ్లతో పాటు నాలుగు ప్రధాన డిమాండ్లను ప్రాధాన్య తగా ప్రదర్శించనున్నారు. వాటిలో జూన్ 2లోపు వేతన సవరణ కమిషన్ అమలు, పెండింగ్ బిల్లుల తక్షణ చెల్లింపు, ఆరోగ్య కార్డుల అమలు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు వంటి అంశాలు ఉన్నాయి. లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీ శ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు విజ్ఞప్తి చేశారు.

విహెచ్‌ను అభినందించిన శంభుల శ్రీకాంత్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి హోదాలో నియమితులైన వి.హనుమంతరావును పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ అభినందించారు. గురువారం గాంధీభవన్‌లో విహెచ్ కు ఆయన శాలువ, పుష్పగుచ్ఛాంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, జంగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన విహెచ్‌ను అభినందిస్తున్న పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, చిత్రంలో ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుల ఉషశ్రీకాంత్‌గౌడ్ తదితరులు

మెరుగైన వైద్యానికి సింఆర్‌ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త: పేద ప్రలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బాలంరాయి ప్రాంతానికి చెందిన ప్రవీణ్ సతీమణి రాజేశ్వరికి రూ.4 లక్షలు, లోతుకుంట ప్రాంతానికి చెందిన యాదగిరి భార్య లావణ్యకు రూ. 3 లక్షలు,కార్ఖానకు చెందిన రాజు కుమార్తె నళినికి రూ.5.50 లక్షల ఎల్ఓసీ మంజూరు పత్రా లను గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకొని వారు త్వరగా కోలుకొని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.

మెరుగైన వైద్యానికి ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ఏడు గుళ్ల దుర్గమాత ఆలయంలో ఘనంగా పూజలు

కంటోన్మెంట్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి ఏడు గుళ్ల దుర్గమాత అమ్మవారి ఆలయ ధ్వజ స్థంబ 8వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. బిజెపి నాయకుడు టీ.మురళీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడు కలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వడి బియ్యం సమర్పన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓం ప్రకాశ్ యాదవ్, వరప్రసాద్, ముఖేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి ఏడు గుళ్ల దుర్గమాత ఆలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

రోబోజెన్‌ఎక్స్ ఒలింపియాడ్ పోటీలు

నిజాంపేట్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అసెండ్ ఇనిషియేటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆల్ ఇండియా మెగాస్టా ర్ చిరంజీవి క్రీడా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోబోజెన్‌ఎక్స్ ఒలింపియాడ్ పోటీలు విద్యార్థుల్లో శాస్త్రం, సాంకేతికతపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ పోటీల ద్వారా రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, డ్రోన్ సాంకేతికత వంటి ఆధునిక రంగాలపై అవగాహన కల్పించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలపై అవగాహన కల్పించేందుకు నిజాంపేట్‌లోని అసెండ్ ఇనిషియేటివ్స్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా మెగాస్టార్ చిరంజీవి క్రీడా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ పాండు రంగ రుక్మాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపు చ్చుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చా రు. భవిష్యత్‌లో సాంకేతిక రంగంలో ముందంజలో నిలవాలంటే ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ ఒలింపియాడ్‌లో పాఠశాల నుంచి కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తూ, వారి ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోంది. పోటీల్లో విజేతలకు ప్రమాణపత్రాలు, పతకాలు, నగదు బహుమతులతో పాటు జాతీయ స్థాయి అవకాశాలు కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదిం చవలసిన నంబర్లు: 9490908212, 6300231865

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఈతలో గోల్డ్ మెడల్ సాధించిన అంకిత గౌడ్‌కు ఘన సన్మానం

జీడిమెట్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సూరారం ప్రాంతానికి చెందిన రవికుమార్ గౌడ్ కుమార్తె ఎం. అంకిత గౌడ్ (15) ఈతలో అద్భుత ప్రతి భ కనబరిచి గోల్డ్ మెడల్‌తో పాటు సీఎం కప్‌ను సాధిం చడం అభినందనీయమని పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమెను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. అంకిత గౌడ్ తన కృషి, పట్టుదలతో ఈతలో ఉన్నత స్థాయికి చేరుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా చదు వులో కూడా ప్రతిభ కనబరిచి, ఏడవ తరగతి వరకు చదివి నేరుగా పదవ తరగతి పరీక్షలు రాసి 458 మార్కులు సాధించడం విశే షమని కొనియాడారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లా డుతూ, ప్రతి విద్యార్థి ఈత వంటి క్రీడలను అలవాటు చేసుకోవాలని, అంకితభావంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. చదువుకు వయస్సు అడ్డంకి కాదని, ప్రతి ఒక్కరూ ఎప్పుడైనా నేర్చుకోవచ్చని అన్నారు. అంకిత గౌడ్ విజయంలో భాగస్వాములైన దీక్ష స్కూల్ యాజమాన్యానికి కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అంకిత గౌడ్‌ను సన్మానిస్తున్న రవీందర్ ముదిరాజ్

వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు

ఆమనగల్లు, ఏప్రిల్30, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని గంగభవాని కాలనీ (బీసీ కాలనీ) శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. వేడుకల సంధర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి మహా హారతి ఇచ్చారు. స్థానిక కౌన్సిలర్ ఎనుముల రమేశ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులందరికీ అన్నప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు. వందలాదిమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. వార్షికోత్సవ వేడుకల సంధర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతిఏడాదిలాగే ఈఏడాది కూడా పది, ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కాలనీకి చెందిన విద్యార్థులను, స్థానిక కౌన్సిలర్ ఎనుముల రమేశ్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి

ఏటా స్వామివారి వార్షికోత్సవాన్ని భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నాం. అందులో భాగంగానే 11వ ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంగలి బాలకృష్ణ, మన్న మురళీధర్, మన్న సత్యనారాయణ, పరమేశ్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులకు వరం ఉచిత పోలీస్ శిక్షణాశిబిరం

-ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లులో శిక్షణ

ఆమనగల్లు, ఏప్రిల్30, ప్రభాతవార్త: పేద నిరుద్యోగ యువతకు వరంలా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ శిబిరం గురువారం ఆమనగల్లులో ప్రారంభమైంది. స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి ప్రారంభించారు. ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు నెల రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో రోజూ ఫిజికల్ ట్రైనింగ్, రాత పరీక్షకు అవసరమైన కోచింగ్, స్టడీ మెటీరియల్, ఉచితంగా అందజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత పేద యువతకు ఇలాంటి ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది. ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడేందుకు ఇది మంచి అవకాశం అని సుంకిరెడ్డి తెలిపారు. ఆర్థిక బలహీనలతో శిక్షణకు హాజరు కాక ఎంతోమంది నైపుణ్యాలను అందిపుచ్చుకోలేక తమ కలలను సాకారం చేసుకోలేకపోతున్నారన్నారు. వారికి అండగా నిలబడేందుకే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒకటి చొప్పున ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సుంకిరెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తమ

పేర్లు నమోదు చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. మొదటి రోజు నిరుద్యోగుల నుండి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు ప్రజాప్రతినిధులు, యువత సుంకిరెడ్డి సేవలను కొనియాడారు. ఫౌండేషన్ చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ఏఎస్పై రాంరెడ్డి, సర్పంచు కళ్యాణ్, మాజీ ఎంపిటీసీ పంతునాయక్, మాజీ సర్పంచు శ్రీరాములు, కమటం శేఖర్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శివ, చంద్రశేఖర్, దుడ్డ మల్లేశ్, రవినాయక్, శ్రీను, కృష్ణ, భాస్కర్ తదితరులు ఉన్నారు.

పెట్రోల్, డిజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

...ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు పెడితే ఉపేక్షించబోం

...తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్

పెట్రోల్ బంకును తనిఖీ చేస్తున్న తహసిల్దార్

పెద్దేముల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పెట్రోల్ బంకుల యజమానులు పెట్రోల్, డిజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పెద్దేముల్ విఘ్నేశ్వర పెట్రోల్ పంపు, కందనెల్లి శ్రీలక్ష్మినర్సింహ పెట్రోల్ పంపులలో పోలీసులతో కలిసి తహసిల్దార్ తణిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ పెద్దేముల్ విఘ్నేశ్వర పెట్రోల్ పంపులో 4884 లీటర్ల డీజిల్, 200 లీటర్ల పెట్రోల్ స్టాకు ఉందని అన్నారు. కందనెల్లి శ్రీ లక్ష్మినర్సింహ పెట్రోల్ పంపులో 400 లీటర్ల పెట్రోల్ ఉందని, అదనంగా పెట్రోల్, డిజిల్ కోసం రూ. 12 లక్షల డీడీ చెల్లించినట్లు చెప్పారు. డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లు 460, కమర్షియల్ 6 గ్యాస్ సిలెండర్లు స్టాకు ఉందని అన్నారు. రోజుకు 200 మంది వినియోగదారులు బుక్ చేసుకోవలసి ఉండగా, సిలెండర్ దొరకదని భావించి 1700 మంది బుక్ చేసినట్లు చెప్పారు. సిలెండర్లు స్టాకు ఉన్న బుక్ చేసిన వినియోగదారులు తీసుకెళ్ళడంలేదని చెప్పారు. అధిక ధరలు వసూలు చేసిన, ఇందనం నిరాకరించిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వినియోగదారుల హక్కులను కాపాడటం ప్రభుత్వ భాధ్యత అని అన్నారు. అక్రమాలకు పాల్పడే బంకు యజమానులకు ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని హెచ్చరించారు. డిజిల్, పెట్రోల్ దాచిపెట్టి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే లైసెన్సు రద్దుచేసేందుకు వెనుకాడబోమని తేల్చిచెప్పారు. తహసిల్దార్ వెంట హెడ్‌కానిస్టేబుల్ రఫీక్, కానిస్టెబుల్లు నవీన్, భీంరెడ్డి పాల్గొన్నారు.

పరిగిలో పెట్రోల్ కష్టాలు

పరిగి, ఏప్రిల్30, ప్రభాతవార్త : పెట్రోల్, డీజిల్ కొరతతో వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గంలో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ బంకుల్లో లభించక పోవడంతో ప్రజలు బంకు యాజమాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక రెండు బంకులలో పెట్రోల్ కొరకు వాహనాలు కిలోమీటర్ల మేర నిలిపి, డబ్బాలతో వరుసలో నిలబడి, ఎండ వేడిమిని తట్టుకోలేక అవస్థలు పడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కావలసినంత పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉందని అధికారులు చెప్తున్నా, బంకు యజమానులు కావాలనే కృత్రిమకొరతను సృష్టిస్తు న్నారన్న అభియోగాలు వస్తున్నాయి. స్టాక్ ఉన్న కొన్ని బంకుల్లో జనాల తాకిడి తట్టుకోలేక నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు, లీటరు పెట్రోల్‌కు 160నుంచి 200 వరకు గ్రామీణ ప్రాంతాల్లో ధరలు పెంచేశారు. రోజువారి పనులకు వెల్లే ఉద్యోగులు, ప్రైవేటు వాహనాలు, లారీలు, శుభకార్యాలకు వెల్లే వాళ్లకూ పెట్రోల్ తిప్పలు తప్పట్లేదు.

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

షాద్‌నగర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : షాద్ నగర్ పట్టణం లో ,7వార్డులో సూర్య కాలనీ లో పిట్టల సురేష్ మనీషా, పిట్టల శంకర్ స్వప్న, యాదగిరి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై దంపతులకు నూతన పట్టు పెట్టిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలు కన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపేమని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని స్వప్న, మనీషా యాదగిరి కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని తామెప్పుడు ఫోన్ చేసిన మా బాధలు వివరించిన క్షణాల్లో స్పందించి పరిష్కరించాడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్, పెంటయ్య, రాజు నాయక్, మురళీమోహన్(అప్పి), దిలీప్ బచ్చలి నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ముబారక్ అలీఖాన్, సుజీవన్, చందు నాయక్, చందు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిజెవైఎం నాయకులపై బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు కొట్టివేసిన న్యాయస్థానం

బిఆర్ఎస్ అక్రమ కేసుకు ఐదేండ్లు

షాద్‌నగర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : కొందుర్గు మండల కేంద్రంలో కాలేజ్ ఏర్పాటు చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామని అడిగితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేవైఎం నాయకులపై అక్రమ కేసు నమోదు చేసిన వ్యవహారంలో ఐదేళ్ల తర్వాత ఈ కేసులో తుది తీర్పు వచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం కొందుర్గు మండల కేంద్రంలో గత జులై 22 నాడు 2021వ సంవత్సరంలో నాటి మంత్రుల సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ల పర్యటనలో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నటువంటి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో మంత్రులను అడ్డుకోవడం జరిగింది. ఆ ధర్నా ఉధృతంగా నెలకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నాయకులు పైన అక్రమంగా కేసు పెట్టడం జరిగింది. ఈ కేసులో ఏ1గా బోయ అశోక్ ఏ2 నరేందర్, ఏ3గా ప్రస్తుత కౌన్సిలర్ ప్యాట అశోక్ కుమార్ ఏ4 గా మధు, ఏ5గా పెరుమల్ల యాదయ్య తి6 గా శనమోని యాదయ్య ఏ7గా ఆనంద్ కుమార్ ఏ8 గా కిరణ్ కుమార్ ఏ9గా బైకని లింగం యాదవ్ అందరిపైన అంక్రమ కేసులు పెట్టి ఐదు సంవత్సరాలు కోర్టు చుట్టూ తిరగడం జరిగిందనీ వారు పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం ఆనాడు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేయడం జరిగింది. మరి ఈరోజు కేసు కొట్టివేస్తూ షాద్ నగర్ న్యాయస్థానం

కేసు కొట్టివేయడం తో హర్షం వ్యక్తం చేస్తున్న యువకులు

తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు జరగలేదు ఇంకా కానీ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం మా పోరాట నిరంతరం ఉంటదని బిజెపి నాయకులు తెలియజేయడం జరిగింది. కోర్టులో న్యాయవాది మనోహర్ రెడ్డి తన వాదనలు వినిపించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు న్యాయవాది కందూరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు

కొడంగల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

వేసవి కాలంలో ఎండలు రోజురోజుకు ముదురుతుండడంతో వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు గాను ప్రయాణికుల సౌకర్యార్థం కొడంగల్ ఆర్టిసి బస్టాండ్‌లో ఇంచార్జ్ హనుమంతు ముదిరాజ్ అద్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంబించారు.

గురువారం తాండూర్ డిపో మేనేజర్ సురేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంబించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ బస్టాండ్‌కు ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగుస్తున్నారని తెలిపారు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో చల్లని తాగునీరు అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది భూషణం, పవన్‌లతో పాటు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ ఆర్టిసి బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తాండూర్ డిపో మేనేజర్

చీర్యాలలో ఘనంగా నృసింహ జయంతి వేడుకలు

కీసర, ఏప్రిల్30, ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో గురువారం నృసింహ జయంతి వేడుకలు హరినామస్మరణతో మారుమ్రోగింది. ఉదయం పంచామృత నవకలశాభిషేకం స్వామి వారికి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా తులసి లక్ష పుష్పార్చన సప్త హరతులు నిర్వహించడం జరిగింది. నగరం నలు మూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు దర్శించుకున్న భక్తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీ హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు ప్రసాదం అందజేస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు

దమ్మాయిగూడలో రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసర, ఏప్రిల్30, ప్రభాతవార్త: కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడలో గత ఆరు రోజులుగా డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ప్రజలు రిలేనిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 20 ఏళ్ల కింద కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డుకు 350 ఎకరాల స్థలం కేటాయించి జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం, రాంపల్లి పరిసర ప్రాంతాలను సర్వ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నేను మంత్రిగా ఉన్నన్ని రోజులు డంపింగ్ యార్డు నుండి వాసన మురుగు నీరు రాకుండా 150 కోట్లతో క్యాపింగ్‌తో పాటు 500 కోట్లతో పవర్ ప్లాంటును ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి అయ్యే విధంగా ఏర్పాటు చేశామని, డంపింగ్ యార్డు వల్ల చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిటి నుండి వచ్చే చెత్తను నాలుగు దిక్కుల పంపించడానికి అన్ని ఏర్పాట్లు కూడా చేశామని దానికి సంబంధించి నాలుగు ప్రాంతాలలో నాలుగు డంపింగ్ యార్డులకు ప్లేస్ కూడా గుర్తించామని అన్నారు. వాటన్నింటిని తుంగలోతొక్కి రెండున్నర సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, కోర్టులు కూడా ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా డంపింగ్ యార్డు యాజమాన్యం పట్టించుకోకుండా రూల్స్‌కు వ్యతిరేకంగా పని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబుని కలిసి డంపింగ్ యార్డు వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి మెమోరాండం ఇవ్వడానికి వెళ్తామని తెలిపారు. ఇకనుండి ప్రజలకు మద్దతుగా, డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా పోరాటం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్, సంపనబోలు హరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

నవదంపతులను ఆశీర్వదించిన సిఎం

ఆమనగల్లు, ఏప్రిల్30, ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జీ, జాతీయ ఓబీసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిగీత దంపతుల కుమారుడు భరత్ వివాహానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హాజరైనారు. హైదరా బాద్ మన్నెగూడలో జరిగిన వివాహావేడుకలకు ముఖ్యమంత్రితో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయు డు, గవర్నర్ దత్తాత్రేయ, కేంద్ర మం త్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, బిజేపి ఛీఫ్ రాంచందర్‌రావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్యూసి నాయకుడు వంశీచంద్‌రెడ్డి, తెలంగాణ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితోపాటు పలు రంగాల ప్రముఖులు హాజరైనారు.

మహిళల భద్రతకు భరోసా కల్పిస్తాం

..కందనెల్లిలో అవగాహన కల్పించిన షిటీం పోలీసులు

కందనెల్లిలో అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

పెద్దేముల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: మహిళలు, చిన్నారులు ఆపదలో ఉంటే 100 లేదా 112 నెంబర్‌కు డయల్ చేయాలని షి టీం పోలీస్ కానిస్టేబుల్ రోహిణి తెలిపారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు గురువారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో పోలీస్ శాఖ అధ్వర్యంలోఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రోహిణి మాట్లాడుతూ మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం, వేధింపులు అరికట్టడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. చిన్నారులకు, చదువుకునే విద్యార్థులకు సెల్‌ఫోన్ అలవాటు చేయొద్దని సూచించారు. ప్రతిఒక్కరు తల్లిదండ్రులతో సరదాగా గడపాలని అన్నారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే అందరం బాగుంటామని అన్నారు. మానసిక ఒత్తిడికి ఎవరైన గురైతే తమను సంప్రదిస్తే కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, క్షేత్ర సహాయకులు ఆంజనేయులు, నాయకులు భూమే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్పాయిపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఐకెపి అధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

కొడంగల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మెన్ అంబయ్య గౌడ్, కొడంగల్ మున్సిపల్ చైర్మెన్ నందారం ప్రశాంత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులను ఆశ్రయించి నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో మద్దతు ధరతో ఐకెపి ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు విక్రయించిన ధాన్యం డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోనే జమచేయడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్రాయి వెంకటయ్య, మండల మహిళా సమాఖ్య అద్యక్ష, కోషాధికారి అంజమ్మ, సత్యమ్మఏపీఎం పి.గోపాల్, సిసిలు బసంత్, ఆర్.రాములు, వీఓఎ రమేష్‌లతో పాటు మహిళా సంఘం సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

అందరిని భాగస్వాములను చేయాలి

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్, 30, ప్రభాతవార్త): గ్రామం అభివృద్ధి చెందాలంటె ప్రజలందరి బాగస్వాములను చేయాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులు ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. నిధులు వృధా అయితే గ్రామం అభివృద్ధి కాదని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలకుఅతీతంగ అందరిని కలుపుకుపోయి పనులు చేపట్టాలని పెర్కొన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని కూలీల సంఖ్య పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, ఈసి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి బోరు పనులు ప్రారంభం

-మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, ఎన్ఆర్ఐ గోగు వెంకటనారాయణ రెడ్డి

కేశంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో గల ఎస్సీకాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న నీటిసమస్య పరిష్కారానికి గ్రామ మాజీసర్పంచ్ శ్రీశైలం గౌడ్ శ్రీకారం చుట్టారు. ఈ సమస్యను గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గోగు వెంకట నారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఇద్దరూ కలిసి తమ సొంత ఖర్చుల తో కాలనీలో బోరు వేయించి కాలనీవాసుల సమస్యలను తీర్చేందుకు గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యనుంచి బయట పడేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగ పడతాయని కాలనీ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించే శ్రీశైలం గౌడ్, వెంకటనారాయణ రెడ్డి సేవాభావాన్ని స్థానికులు ప్రత్యేకంగా అభినంది స్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లేమామిడి గ్రామంలో బోరు ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్

ప్రజల ఆరోగ్యంకోసమే ఉచిత ఎక్సరేక్యాంప్

సంగెం సర్పంచ్ వేణుగోపాల చారి

కేశంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : సంగెం గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత ఎక్స రే క్యాంపు నిర్వహించామని సర్పంచ్ వేణుగోపాలచారి అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఉచిత ఎక్సరే క్యాంప్‌లో పాల్గొన్న సర్పంచ్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు

టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక ఎక్స్ రే క్యాంప్‌ను ఏర్పాటును క్షయవ్యాధి నివారణ లక్ష్యంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా ఛాతీ ఎక్స్ రే పరీక్షలు చేసి, క్షయవ్యాధి లక్షణాలపై వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. క్షయవ్యాధి ప్రపంచవ్యాప్తంగా అధిక మరణాలకు కారణ మవుతున్నప్పటికీ ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. ఎక్కువకాలంగా దగ్గు, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు .రంగారెడ్డి జిల్లా నుండి వచ్చిన మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నికిత మాట్లాడుతూ, టిబి నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ ఏఓను సస్పెండ్ చేయాలి

దౌల్తాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి లావణ్య అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుంద్రు నర్సిములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, విత్తనాలు, భూసార పరీక్ష కిట్లను రైతులకు అందకుండా చేస్తూ, కేవలం అధికార పార్టీ నాయకులకే దోచిపెడుతున్నారని ఆరోపించారు. రైతు అవగాహన సదస్సులను కూడా తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అధికారి పక్షపాత ధోరణి వీడాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఏఓను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



బిజెపా జిల్లా ఉపాధ్యక్షులు కుంద్రు నర్సిములు